ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కళాశాలవిద్యాశాఖ కమీషనర్‌వారి కార్యాలయము Learning Management System(LMS)
సెమిస్టరు 3: సాధారణ తెలుగు **యూనిట్-1: వ్యక్తీకరణ నైపుణ్యాలు** **పాఠ్యాంశం -3: వర్ణం , పదం, వాక్యం – ప్రాధాన్యం**
పాఠ్యాంశ సమాచారం
పాఠ్యభాగ ఉపన్యాసకుడు డా॥ డి. శ్రీనివాసులు , M.A., Ph.D., ఎన్.**టి.ఆర్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వాల్మీకిపురం** Email. Id : kavithasree79@gmail.com

అభ్యసన లక్ష్యాలు : ఈ పాఠం విన్నాక విద్యార్థులు ఏం తెలుసుకుంటారు? అంటే...

1. మానవజీవితంలో భావప్రకటన అనివార్యం
2. భావప్రకటనా మాధ్యమాలలో భాష ప్రధానమైనది
3. భాషా నిర్మాణంలో వర్ణం , పదం, వాక్యం ప్రధానమైనవి
4. అర్థభేదకశక్తి కలిగిన ధ్వని - వర్ణం
5. అర్థవంతమైన వర్ణాల సముదాయం పదం
6. రెండు విరామ చిహ్నాల మధ్య ఉంటూ ఒక సంపూర్ణమైన అర్థాన్ని ఇచ్చే పదసముదాయం వాక్యం
7. అలాగే వాక్య భేదాలు కూడా తెలుసుకుంటారు

పరిచయం మానవ జీవితంలో భావ ప్రకటన అనివార్యం . భావ ప్రకటనా మాధ్యమాలలో భాష ప్రధానమైనది . ఆదిమ మానవుడు అరుపులు, సైగల ద్వారా భావవ్యక్తీకరణ చేసేవాడు . మానవుడికి కాలక్రమంలో ప్రకృతి -పదార్థాలపై అవగాహన పెరిగింది . ఆ అవగాహనని ఇతరులతో పంచుకోవాల్సిన అవసరం ఏర్పడింది . అందువల్ల అతని సామాజిక అవసరాలు పెరిగాయి . పెరుగుతున్న మానవ సామాజిక అవసరాలవల్ల అరుపులు, సైగల కంటే బలీయమైన ఒక భావప్రకటనా మాధ్యమం అవసరమైంది. ఆ అవసరాలవల్ల క్రమంగా ముఖధ్వనుల సంఖ్య పెరిగింది . ధ్వనుల నుండి వర్ణాలు , వర్ణాల కలయికతో అర్థవంతమైన పదాలు, పదాల కూర్పులతో

వాక్యాలు ఏర్పడే భాషావ్యవహారం అలవాటైంది. అలా మానవభాషలు పరిణామక్రమంలో రూపుదిద్దుకున్నాయి.

భాషకుమూలస్థానం స్వరపేటిక : ప్రకృతిలోని ప్రతి ప్రాణికీ స్వరపేటిక ఉంటుంది ఐతే ప్రాణులకున్న స్వరపేటికల్లో మానవ స్వరపేటిక ప్రత్యేకమైనది. జంతువులుభావవ్యక్తీకరణకు అరుపులుమాత్రమే అరవగలవు ఆ స్థాయి నుండిమానవస్వరపేటిక అపరిమితంగావికసించింది. నాలుకపదునెక్కి స్పష్టమైన శబ్ధోచ్చారణ సాధించింది. ఇది మానవుడి ప్రాధాన విజయమని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. పసిపిల్లలు క్రమంగా మాటలు నేర్చుకున్నట్లు ఆదిమానవులు శతాబ్దాల కాలంలో మాట్లాడ్డం నేర్చుకున్నారు. భావాలను, ఉద్వేగాలను, అనుభవాలనుపరస్పరం పంచుకోవాల్సిన సామాజిక అవసరముండిభాష అవతరించింది

సంజ్ఞలు -కంఠధ్వనులు: భాషకు తొలిరూపం సంజ్ఞలు. మానవుడు సంజ్ఞల ద్వారా భావవ్యక్తీకరణ చేసే ప్రయత్నంలో భాగంగా ఆ సంజ్ఞలకు సాయంగా కంఠధ్వనులు ఏర్పడ్డాయి. రాను రాను కంఠధ్వనులు నిర్దిష్టతను సంతరించుకుంటుప్రథమ స్థానానికి చేరుకున్నాయి. సంజ్ఞలు మాటకు సాయంగా రెండవ స్థానానికి పడిపోయాయి. కానీ ఇప్పటికీ సంజ్ఞలతో కూడిన మాటలే శక్తివంతంగా ఉంటాయి.

కంఠధ్వనులు-వర్ణమాల : మానవుడి కంఠధ్వనులువైవిధ్యభరితమైనవి. స్థాన కరణాల వల్ల కంఠధ్వనుల్లో వైవిధ్యం ఏర్పడుతుంది. ముఖయంత్రంలోని వాగింద్రియాల్లో కదలని వాగింద్రియాన్ని స్థానం అంటారు కదిలే వాగింద్రియాన్ని కరణం అంటారు ధ్వనులకు సంకేతాలను నిర్ధారించే క్రమంలో వర్ణమాల ఏర్పడింది. ధ్వని సంకేతాల నిర్ణయం లిపికి, క్రమేపి సాహిత్య రచనకుదోహదం చేసింది. తొలిదశలో లిపి చిత్రాల్లో ఉండేది. దాన్ని 'ఇకోనిక్ లిపి' అంటారు భాషకి వక్త, శ్రోతలనే ఇద్దరి వ్యక్తుల అవసరముంటుంది మానవ సమజాలన్నింటికీ భాష ఉంది వాటిలో కొన్నింటికి మాత్రమే లిపి, లిఖితసాహిత్యం ఉన్నాయి.

వర్ణం : అర్థభేదకశక్తి కలిగిన కంఠధ్వనిని (నిజానికి దానికి గుర్తుగా నిర్ణయించినదాన్ని) వర్ణం అంటారు జంటపదాలపరిశీలనద్వారా ఒక భాషలో ఒకధ్వని వర్ణమా ? కాదా ? నిర్ధారణ చెయ్యెచ్చు

ఉదా: కంప- గంప

తగ్గు – దగ్గు

ఇందులో మొదటి ఉదాహరణలో క స్థానంలో గ రాగానే కంప కాస్తా గంప అని అర్థం మారిపోతున్నది. అందువల్ల ఇక్కడ 'క-గ' లుప్రత్యేక వర్ణాలు. అలాగే రెండో ఉదాహరణలో త స్థానంలో ద రాగానే తగ్గు కాస్తా దగ్గుగా అర్థం మారిపోతున్నది. అందువల్ల ఇక్కడ ' త-ద లు ప్రత్యేక వర్ణాలు. ఇలా

అర్థభేదకశక్తి కలిగిన వాటిని ప్రధానధ్వనులు అంటారు ప్రధాన ధ్వనులనే వర్ణాలు అనిఅంటారు వర్ణాల్లో ఏకలేదా బహుళధ్వనులు ఉండొచ్చు .

అప్రధాన ధ్వనులు ఒకభాషలో వర్ణాలైన ధ్వనులన్నీ ఇతరఅన్ని భాషల్లోనూ వర్ణాలు కావాలని లేదు. తెలుగులో ప-బలువర్ణాలు కానీ తమిళంలోకావు .

ఉదా: తెలుగు: పాట - బాట

తమిళం:పాట్టు - బాట్టు

తెలుగులో పా స్థానంలో బా రాగానే పాట కాస్తా బాటగా అర్థం మారిపోతున్నది . కానీ తమిళంలో పాట్టు అన్నా బాట్టు పాట అనే అర్థమే వస్తుంది . కాబట్టి తమిళంలో'ప-బ లుప్రత్యేక వర్ణాలు కావు . ఒకే భాషలో కూడా కొన్ని వర్ణాలు కొన్ని సందర్భాల్లో అప్రధాన ధ్వనులుగా మారిపోతాయి .

ఉదా: కారం – ఖారం

కర్మ – ఖర్మ

ఇక్కడ కకారం వాడినా దాని వర్ణయుక్క ఐనఖకరంవాడినా అర్థం మారలేదు. అందువల్ల ఈ సందర్భంలో మాత్రం ' క-ఖ లు ప్రత్యేక వర్ణాలు కావు . ఒక భాషలో ప్రధాన ధ్వనులకు మాత్రమే ప్రత్యేక లిపి చిహ్నాలు ఉంటాయి. అప్రధాన ధ్వనులకుఉండవు

వర్ణం అంటే కొన్ని ధ్వనుల సమూహం ఉదా:' బొమ్మ ' అనే పదంలో సాధారణంగా మనరెండు అక్షరాలు (వర్ణాలు) ఉన్నాయని అనుకుంటాంకానీ ఐదు వర్ణాలు ఉన్నాయి . ఆ పదాన్ని విడదీసి చూస్తే బ్ +ఒ+మ్ +మ్ +అ అని ఐదు వర్ణాలు కనబడతాయి

తెలుగు వర్ణమాల పరిణామం లిపి ఉన్న ప్రతిభాషలోనూ వర్ణమాల క్రమపరిణామంగా ఏర్పడింది . తెలుగులో క్రీ .పూ. 200 నుండి క్రీ .శ. 600 మధ్యలో 'ఱ' ప్రత్యేక వర్ణంగా ఉండేది. క్రీ .శ. 7 - 9 శతాబ్దాల మధ్యలో అరసున్న అనే కొత్తధ్వని పుట్టింది . క్రీ .శ. 1100 – 1399 కాలం నాటి శాసనాల ఆధారంగా చూస్తే తెలుగులో ...

<u>అచ్చులు:</u> అఆఇఈఉఊఋఏఐఓ=10

<u>హల్లులు :</u> కఖగఘ- ఙ

చఛజఝ- ఞ

టఠడఢ- ణ

తథదధ- న

పఫబభ- మ

యవరళశషసహఱ = 35

అచ్చులు 10, హల్లులు 35 మొత్తం 45 అక్షరాలు కనబడతాయి

తెలుగువర్ణమాల భిన్నాభిప్రాయాలు : ఆంధ్రభాషకు అక్షరాలు యాభైయారు అనేది ప్రసిద్ధమైన అభిప్రాయం. అవి:

అచ్చులు

అఆ ఇఈ ఉఊ ఋౠఌౡఎఏఐఒఓఔ అంఅః= 18

హల్లులు : కఖగఘ- ఙ

చఛజఝ- ఞ

టఠడఢ- ణ

తథదధ- న

పఫబభ- మ

యరలవశషసహళక్ష ఱ = 38

అచ్చులు = 18

హల్లులు = 38

మొత్తం = 56

వర్ణమాల నుండితొలగిపోయిన వర్ణాలు : ఋ ౠ ఌౡ అనేవి "రులు లతో సామ్యం వల్ల వర్ణమాల నుండితొలగించారు . (ఋతువు-రుతువు) ఋషి-రుషి) కానీ ఋషి, కృష్ణుడు లాంటి సంస్కృతమాటలతో కలిసి అవి వాడుకలో ఉన్నాయి .

అనునాసికాలు తెలుగులో అనునాసికాలైన ఙ ఞ(అఙ్కము=అంకము పఞ్చాక్షరి =పంచాక్షరి) లకు బదులుగా పూర్ణబిందువు (సున్నా) వాడుతున్నందువల్ల వాటి అవసరంలేకుండాపోయింది .

దంత్యాలు : దంత్యాలైన చఛజలకు తాలవ్యాలైన చజలకుఉచ్చారణలో పెద్ద తేడా లేకపోవడం వల్ల అవి కూడా వర్ణమాల నుండి తొలగిపోయాయి . అలాగే ఱకారానికి రకారంతో తేడా లేనందువల్ల (ఉదా: గుఱ్ఱం -గుర్రం), క్ష కారం సంయుక్తాక్షరమైనందు వల్ల (క్ +ష లేదా క్ +చ) అవి కూడా అవసరంలేదని భాషాశాస్త్రవేత్తలు అంటున్నారు.

ధ్వని వర్ణ సంబంధంపరిమితమైన వర్ణాలతో అపరిమితమైన సాహిత్యం ఏర్పడుతుంది. వర్ణం ధ్వనికి సంకేతమే కాని దానికి అర్థం కాదు. వర్ణాల కలయికతో ఏర్పడిన పదాలకు అర్థబోధకశక్తి ఉన్నది. అలాగే పదానికీ అర్థానికీ కూడా సహజ సంబంధంలేదు. అది సంప్రదాయంగా అనుస్యూతంగా వస్తున్నది . కాలక్రమంలో మారుతున్నది కూడా. పదార్థం రెండు రకాలుగా ఉంటుంది

1. వాచ్యార్థం : (నిత్యవ్యవహారం)
2. ప్రతీయమానార్థం : (సాహిత్యం)

నిత్య వ్యవహారం అంతాకూడా వాచ్యార్థంతో ముడిపడిఉంటుంది

భాషా నిర్మాణంలో పదం పదోత్పత్తి :

అర్థవంతమైన అక్షరాల సమూహం పదం(శబ్దం , మాట). ఉదా: మాట, పాట, బాట, తోట , పీట, ఆట. భాషలో పదాలువివిధ రకాలుగా ఏర్పడతాయి . తెలుగులో ...

1. సంస్కృతపదాలకుతెలుగు ప్రత్యాలు చేరి తత్సమ పదాలుపుడతాయి.

ఉదా: రామః-రాముడు, వృక్షః -వృక్షము , ధేనుః -ధేనువు

2. నామవాచకాలకుప్రత్యాలు చేరి కూడా పదాలుఏర్పడతాయి .

ఉదా: తిప్ప : తిప్పడు , తిప్పయ్య ; వేము : వేముడు, వేమన్న

3. క్రియాప్రాతిపదికలకు అంటే ధాతువులకు లింగ వచనకాల ప్రత్యయాలు చేరి అనేకమైన పదరూపాలు నిష్పన్నమవుతాయి .

ఉదా: వెళ్ : వెళ్ళాడు , వెళ్ళింది ; వెళ్ళాడు , వెళ్ళారు ; వెళ్తున్నాడు , వెళ్తున్నారు , వెళ్తాను , వెళ్తాడు , వెళ్తున్నది , వెళ్తున్నారు ...

4. నామవాచకాలపై లింగభేదక ప్రత్యయాలు చేరి కూడా పదాలు పుడతాయ్

ఉదా: దొర -దొరసాని , రామయ్య -రాములమ్మ

భాష – వ్యాకరణం :

భాషని విశ్లేషించి వివరించేది - వ్యాకరణం . వర్ణం , పదం వాక్య నిర్మాణ నియమాలను వ్యాకరణం తెలుపుతుంది. పూర్వ వ్యాకర్తలు "జనని సంస్కృతంబు సకలభాషలకును" అని నమ్మారు . కానీ భాషాశాస్త్రం తెలుగు ద్రవిడభాష అని తేల్చింది . తెలుగు వ్యాకరణాలపై సంస్కృతవ్యాకరణ ప్రభావం చాలా ఉంది

తెలుగులో తొలి వ్యాకరణం **నన్నయ్య గారి ఆంధ్రశబ్దచింతామణి** . అది తెలుగు పదాలను 4 రకాలుగా విభజించింది. అవి:

1. తత్సమాలు
2. తద్భవాలు
3. దేశ్యాలు
4. గ్రామ్యాలు

కేతన గారి ఆంధ్రభాషా భూషణము తెలుగు పదాలను 5 రకాలుగా విభజించింది.

అవి:

1. తత్సమాలు 2. తద్భవాలు 3. అచ్చతెనుగు పదాలు 4. దేశ్యాలు 5. గ్రామ్యాలు

విన్నకోట పెద్దన గారి కావ్యాలంకార చూడామణి కూడా తెలుగు పదాలను 5 రకాలుగా విభజించింది.

అవి:

1. తత్సమాలు 2. తద్భవాలు 3. సహజాంధ్రదేశ భవాలు 4. దేశ్యోద్భవాలు **5. గ్రామ్యాలు**

అప్పకవి గారి అప్పకవీయం తెలుగు పదాలను 4 రకాలుగా విభజించింది.

అవి: 1. తత్సమాలు 2. తద్భవాలు 3. ఆంధ్రదేశ్య విభాగం 4. గ్రామ్యాలు

చిన్నయసూరిగారి బాలవ్యాకరణం తెలుగు పదాలను 4 రకాలుగా విభజించింది.

అవి:

1. తత్సమం
2. తద్భవం
3. దేశ్యం
4. గ్రామ్యం

తెలుగుపదాల వర్గీకరణ :

1. తత్సమాలు "సంస్కృత ప్రాకృత తుల్యంబగు భాష - తత్సమంబు" అని బాలవ్యాకరణం లో పరవసస్తు చిన్నయసూరి సూత్రీకరించారు . సంస్కృత ప్రాకృత పదాలకువిసర్గలోపం , దీర్ఘలోపం , తెలుగు ప్రత్యయాల చేరికల వల్ల తత్సమ పదాలుఏర్పడతాయి .

సంస్కృతం	సంస్కృత సమం	సంస్కృతం	ప్రాకృతం	ప్రాకృతసమం
హరిః	హరి	అగ్నిః	అగ్గీ	అగ్గి
విద్యా	విద్య	రాజ్ఞీ	రాణీ	రాణి
పితా	పిత	శ్రీః	సిరి	సిరి
రామః	రాముడు			
అమృతః	అమృతము			
గోః	గోవు			
పుష్పాః	పుష్పాలు			

2. తద్భవాలు "సంస్కృత ప్రాకృత భవంబగు భాష - తత్సమంబు" అని బాలవ్యాకరణం లో పరవసస్తు చిన్నయసూరి సూత్రీకరించారు . వీటిని వికృతి పదాలని కూడా అంటారు సంస్కృత ప్రాకృత పదాలు తెలుగుదేశ స్థానికత వల్ల అనేకమైన ధ్వని మార్పులకు లోనై తద్భావపదాలు ఏర్పడతాయి . వీటిని భాషావేత్తలు 5 రకాలుగా వర్గీకరించారు .

ధ్వని మార్పు	అర్థం	సంస్కృతం	తద్భవం
అ) వర్ణాగమం	స్వరవిభక్తి , అజాదిత్వం లాంటి కార్యాల వల్ల వర్ణాలు అదనంగారావడం	అల్పః ద్వారం కశ్మలః మర్యాదా రథః స్కూలు (ఆం)	అలుపము దువారం కసుమాలము మరియాద అరదము ఇస్కూలు
ఆ) వర్ణాదేశం	ఉన్న వర్ణాలను తొలగించి వేరే వర్ణాలు రావడం	సంధ్య కుంతి హితమ్	సంజ గొంతి ఇతవు
ఇ) వర్ణలోపం	కొన్ని వర్ణాలు తొలగిపోవడం	తామరసమ్ స్వామి	తామర సామి

ఈ) వర్ణవ్యత్యయం	వర్ణాలు తారుమారు కావడం	తిరుచానూరు వెసులుబాటు	చిరతానూరు వెలుసుబాటు
ఉ వర్ణసమీకరణం	భిన్నవర్ణ సంయుక్తాక్షరాలు సామ్యత వల్ల ద్విత్వాలుగా మారడం	శ్రేష్టి నిత్యః చోద్యః	సెట్టి నిత్తెము సోద్దెము

3. దేశ్యపదాలు : "త్రిలింగదేశ వ్యవహార సిద్ధంబగు భాష – దేశ్యంబు " అని బాలవ్యాకరణం లో పరవసస్తు చిన్నయసూరి సూత్రీకరించారు . తత్సమాలు, తద్భవాలు కానివి దేశ్యపదాలు . ఉదా: కన్ను , కాలు, ఊరు పేరు, ఇల్లు , ముల్లు , కోట , పేట, దూడ గోడ . సజాతీయ ద్రవిడభాషల్లో జన్యసంబంధం ఉన్న పదాలు దేశ్యాలు లేదా అచ్చతెలుగు పదాలు ఉదా:

తెలుగు	తమిళం	కన్నడం	మలయాళం
తల	తలై	తలె	తల
కన్ను	కణ్	కణ్ణు	కణ్
మన్ను	మణ్	మణ్ణు	మణ్ణు
అక్క	అక్కా	అక్క	అక్క
ఊరు	ఊర్	ఊర్	ఊర్

4. <u>గ్రామ్య పదాలు</u> "లక్షణ విరుద్ధంబగు భాష – గ్రామ్యంబు " అని బాలవ్యాకరణం లో పరవసస్తు చిన్నయసూరి సూత్రీకరించారు . ఉదా: వస్తాడు , తెస్తాడు ; వచ్చేని , తెచ్చేని ; వచ్చేవాడు , తెచ్చేవాడు ; వచ్చేతివాడు , తెచ్చేతివాడు . "ఆర్య వ్యవహారంబుల దృష్టంబు గ్రాహ్యంబు " "ఆచార వ్యవహారంబుల దృష్టంబు గ్రాహ్యంబు " అని బాలవ్యాకరణం లో పరవసస్తు చిన్నయసూరి చెప్పడం వల్ల నన్నయ వాడిన కపిలకన్నులు కపిలగడ్డము , కపిలజడలతిక్కన వాడిన ప్రాణగొడ్డము , జీవగర్ర శ్రీనాథు డువాడిన కఱకంఠుడు మొదలైన పదాల్ని కావ్యభాషలో అంగీకరించారు కానీ ఈ కాలంలో ఈ వివక్షా పూరితమైన విభజనచెల్లుబాటు కాదు.

<u>తెలుగు పదజాలం- భాషాశాస్త్రవేత్తలు</u> : భాషాశాస్త్రవేత్తలు తెలుగు పదజాలాన్ని దేశ్యపదాలు , అన్యదేశీయాలు అని మాత్రమే విభజించారు. అన్యదేశీయాలని మళ్ళీ రెండుగా విభజించారు. అవి..

<u>1. సజాతీయఅన్యదేశీయాలు :</u> సజాతి ద్రవిడభాషలైన తమిళం,కన్నడం, మలయాళం మొదలైన భాషలనుండివచ్చినవి . ఉదా:

తమిళపదాలుఆళ్వారు , జియ్యరు , తిరునాళ్ళు , సాంబారు, వడదోసె ...

కన్నడపదాలుహెుయలు,హెురాహెూరీ గండపెండారం..

<u>2. విజాతీయ అన్యదేశీయాలు :</u> ఇతర దేశీయ మరియు ప్రపంచభాషల నుండి వచ్చినవి . ఉదా:

మరాఠీ పదాలుభళీభళీ, చావడీ, కాగడా , పాగా , గంజాయి, కిరాణా , రావు ...

ఒరియాపదాలుబుగత,భోగట్టా , కంబారీ , బేపి ...

హిందీపదాలుదివాలా , మెహర్బానీ , బడాయి, దోస్తు ...

ఉర్దూ పదాలుకౌలు , నవాబు, రసీదు, వసూలు,గులాం, గుమస్తా , దస్తావేజు , ఖాతా , దివాను, బందోబస్తు ...

పర్షియన్ పదాలురోజు , తరాజు, జాగీర్దారు , కిస్తీ , దుబాసీ, వజీరు..

3. **పాశ్చాత్య అన్యదేశీయాలు :**

పోర్చుగీసు పదాలు అనాస, బొప్పాయి , జామ, క్యాబేజీ (గోబీ), టొమాటో , అల్మారా , బాల్చీ , మేస్త్రీ , పీపా , సబ్బు , గిడ్డంగి , బంకు ఇస్త్రీ , కమీజు, బొత్తాము , కిరస్తాను , పటాలం..

ఫ్రెంచి పదాలుమేడం, బీరువా, కిచెన్ ...

ఆంగ్ల పదాలుపోలీసు , డాక్టరు , కోర్టు , లాయరు, కారు , డాన్సు , సినిమా , లైటు , టీ , కాఫీ , రోడ్డు , మ్యారేజి , క్యారేజి , రైలు , ట్రైను , బస్సు , షర్టు , ప్యాంటు , డోరు , విండో , స్కూలు, కాలేజీ , బుక్కు , పెన్ను ...

<u>భాషా నిర్మాణంలో వాక్యం ప్రాధ్యాన్యత :</u> భావ ప్రకటనకు భాషారూపం - వాక్యం . అందులోపదాలుఒకక్రమంలో ఉండాలి. "ఒకసంపూర్ణ భావాన్ని ఇవ్వగల రెండు విరామ చిహ్నాల మధ్య ఉన్న పదాల సముదాయం– వాక్యం " అని భాషాశాస్త్రజ్ఞులు నిర్వచించారు . పూర్వ తెలుగు వ్యాకర్తలు వాక్యాన్ని గురించి అంతగా చర్చించలేదు . ప్రౌఢవ్యాకరణం రాసిన బహుజనపల్లి సీతారామాచార్యులు మాత్రం తన గ్రంథంలో "వాక్యపరిచ్ఛేదము " పెట్టి కొంత చర్చించాడు . కానీ అది కావ్యభాషకే పరిమితం వ్యవహారభాషా ప్రస్తావన అందులో లేదు. దీనిపై ఆంగ్ల భాషా వ్యాకరణ ప్రభావం ఉంది

<u>పరివర్తన వ్యాకరణం :</u> నోమ్ ఛామ్ స్కీ 1957 లో రాసిన తనTransformational Grammar (పరివర్తన వ్యాకరణం)లో వాక్యాన్ని విశేషంగా చర్చించాడు . పరివర్తన వ్యాకరణ సూత్రాల ద్వారా అన్ని రకాల సాధు వాక్యాలనూ ఉత్పత్తి చెయ్యొచ్చు . అందువల్ల దాన్ని 'ఉత్పాదక వ్యాకరణం ' అని కూడా అంటారు ఆంగ్లంలో వాక్య నిర్మాణాన్ని syntax అంటారు sya (= together with) taxim (= arrangement or order) అనే పదాలకలయికతో syntax అనే పదం ఏర్పడింది . syntax అంటే శాస్త్రీయ పద్ధతిలో వాక్య నిర్మాణాన్ని

అధ్యయనం చెయ్యడం అని అర్థం . ఆచార్య చేకూరి రామారావు గారు A Transformational Study of Telugu Nominates (తెలుగు నామ్నీకరణాలపై పరివర్తనశాస్త్ర అధ్యయనం) అనే అంశంపై పరిశోధించి 1968 లో అమెరికాలోని కార్నెల్ విశ్వవిద్యాలయం నుండి పిహెచ్ .డి. పట్టా పొందారు . వాక్యాంగాల స్థానాల్లో మార్పులు చేస్తూ పరీక్షించడాన్ని నామ్నీకరణం అంటారు

<u>వాక్యాలు – రకాలు</u> నిర్మాణాన్ని బట్టి వాక్యాలు 3 రకాలు. అవి: 1. సామాన్య వాక్యం 2. సంశ్లిష్ట వాక్యం 3. సంయుక్త వాక్యం

<u>1. సామాన్య వాక్యం :</u> అన్వయ క్లిష్టత లేకుండా ఒకసంపూర్ణ అర్థాన్ని ఇచ్చేది సామాన్య వాక్యం . ఇందులోక్రియ ఉంటే సమాపకక్రియ మాత్రమే ఉంటుంది అసమాపక క్రియ ఉండదుకానీ ఇందులో క్రియాసహిత వాక్యాలతో బాటు క్రియారహిత వాక్యాలు , కర్తరహిత వాక్యాలు , అకర్మక వాక్యాలు కూడా ఉంటాయి. అలాగే కర్తప్రధాన వాక్యాలు , కర్మప్రధాన వాక్యాలు , క్రియాప్రాధాన్య వాక్యాలు కూడా కనబడతాయి ఇంకా విధ్యర్థక వాక్యాలు , నిషేధ వాక్యాలు , వ్యతిరేకార్థక వాక్యాలు , ఆశ్చర్యార్థక వాక్యాలు కనబడతాయివీటన్నింటి గురించి గతపాఠం వివరంగా తెలిపింది .

<u>2. సంశ్లిష్ట వాక్యం :</u> ఒక వాక్యం మరో వాక్యంలో ఇమిడిపోతే అది- సంశ్లిష్ట వాక్యం . ఇందులో ఒక ప్రధాన వాక్యానికి ఉపవాక్యాలు వచ్చి చేరుతాయి . ఉపవాక్యాలు అసమాపక క్రియతో ఉంటాయి. ప్రధాన వాక్యం సమాపకక్రియతో ముగుస్తుంది . ఉదా: మార్క్స్ కష్టపడి మ్యానిఫెస్టో రాశాడు .

సంశ్లిష్ట వాక్యం రకాలు: అసమాపకక్రియల రకాల్ని బట్టి సంశ్లిష్ట వాక్యాలు 4 రకాలు అవి: శత్రర్థకాలు , అప్యర్థకాలు , క్త్వార్థకాలు , చేదర్థకాలు . వీటి గురించి గతపాఠం సవివరంగాచెప్పింది .

<u>3. సంయుక్త వాక్యం :</u> రెండు గానీ అంతకంటేఎక్కువ గానీ సమానప్రతిపత్తి గల వాక్యాలు కలిసి ఏకవాక్యంగా ఏర్పడితే అది – సంయుక్తవాక్యం . సంయుక్త వాక్యంలోని వాక్యాలను “కానీ మరియు ఐతే ” లాంటి పదాలు అనుసంధానం చేస్తాయి . సంయుక్త వాక్యాలు 3 రకాలు: అవి...

1. సంకలనసంబంధవాక్యాలు : కొన్ని సామాన్య వాక్యాలు సమూహంగావస్తే అదిసంకలనసంబంధం

ఉదా: ప్రగతి కవిత్వం రాస్తుంది . కథలురాస్తుంది . నవలలురాస్తుంది . విమర్శ కూడా రాస్తుంది .

2. వికల్ప సంబంధంఅస్పష్టత , సందేహం ఉన్నప్పుడు మధ్యలో ‘ఓ’ చేరడం ద్వారా ఈ వాక్యాలు ఏర్పడతాయి .

ఉదా: ప్రగతి కథలో నవలలోరాస్తుంది .

3. వైరుధ్య సంబంధవాక్యాలు :

ఉదా: నాయకులు ఒట్టాలు చేస్తారు . కానీ పాటించరు.
వీటి గురించి గతపాఠం సవివరంగా చెప్పింది .

ఉపసంహారం: ఈ పాఠంలో మనం ఏం తెలుసుకున్నాం అంటే...
1. భాషా నిర్మాణంలో వర్ణం , పదం, వాక్యం ప్రధానమైనవి
2. అర్థభేదకశక్తి కలిగిన ధ్వని - వర్ణం
3. అర్థవంతమైన వర్ణాల సముదాయం పదం
4. రెండు విరామ చిహ్నాల మధ్య ఉంటూ ఒక సంపూర్ణమైన అర్థాన్ని ఇచ్చే పదసముదాయం వాక్యం

ప్రశ్నలు - సమాధానాలు:

1. వ్యాసరూప ప్రశ్నలు :

1. భాషా నిర్మాణంలో పదం ప్రాధాన్యాన్ని వివరించి, తెలుగు వ్యాకర్తలు పేర్కొనిన పదాల వర్గీకరణను చర్చించండి.

సమాధానం

భాషా నిర్మాణంలో పదం ప్రాధాన్యం : అర్థవంతమైన అక్షరాల సమూహం పదం ఉదా: మాట, పాట, బాట, తోట , పీట, ఆట. భాషలో పదాలు వివిధ రకాలుగా ఏర్పడతాయి . తెలుగు భాషలో ...

1. సంస్కృత పదాలకు తెలుగు ప్రత్యాలు చేరి తత్సమ పదాలు పుడతాయి.
   ఉదా: రామః-రాముడు, వృక్షః -వృక్షము , ధేనుః-ధేనువు
2. నామవాచకాలకు ప్రత్యాలు చేరి కూడా పదాలు ఏర్పడతాయి .
   ఉదా: తిప్ప : తిప్పడు , తిప్పయ్య ; వేము : వేముడు, వేమన్న
3. క్రియా ప్రాతిపదికలకు అంటే ధాతువులకు లింగ వచనాల ప్రత్యయాలు చేరి అనేకమైన పదరూపాలు నిష్పన్నమవుతాయి .
ఉదా: వెళ్ : వెళ్ళాడు , వెళ్ళింది ; వెళ్ళాడు , వెళ్ళారు ; వెళ్తున్నాడు , వెళ్తున్నారు , వెళ్తాను , వెళ్తాడు , వెళ్తున్నది , వెళ్తున్నారు ...
4. నామవాచకాలపై లింగభేదక ప్రత్యయాలు చేరి కూడా పదాలు పుడతాయ్
ఉదా: దొర -దొరసాని , రామయ్య -రాములమ్మ
తెలుగులో తొలి వ్యాకరణం **నన్నయ్య గారి ఆంధ్రశబ్దచింతామణి** . అది తెలుగు పదాలను 4 రకాలుగా విభజించింది. అవి: 1. తత్సమాలు 2. తద్భవాలు 3. దేశ్యాలు 4. గ్రామ్యాలు . **కేతన గారి ఆంధ్రభాషా భూషణము** తెలుగు పదాలను 5 రకాలుగా విభజించింది. అవి: 1. తత్సమాలు 2. తద్భవాలు 3. అచ్చతెనుగు పదాలు 4. దేశ్యాలు 5. గ్రామ్యాలు . **విన్నకోట పెద్దన గారి కావ్యాలంకార**

చూడామణికూడా తెలుగు పదాలను5 రకాలుగా విభజించింది. అవి: 1. తత్సమాలు 2. తద్భవాలు 3. సహజాంధ్రదేశ భవాలు 4. దేశ్యోద్భవాలు 5. **గ్రామ్యాలు** .
అప్పకవి గారి అప్పకవీయంతెలుగు పదాలను4 రకాలుగా విభజించింది. అవి: 1. తత్సమాలు 2. తద్భవాలు 3. ఆంధ్రదేశ్య విభాగం 4. గ్రామ్యాలు .
చిన్నయసూరిగారి బాలవ్యాకరణం తెలుగు పదాలను4 రకాలుగా విభజించింది. అవి: 1. తత్సమం 2. తద్భవం 3. దేశ్యం 4. గ్రామ్యం

తెలుగుపదాలవర్గీకరణ :

1. తత్సమాలు "సంస్కృత ప్రాకృత తుల్యంబగు భాష - తత్సమంబు" అని బాలవ్యాకరణం లో పరవసస్తు చిన్నయసూరి సూత్రీకరించారు . సంస్కృత ప్రాకృత పదాలకువిసర్గలోపం , దీర్ఘలోపం , తెలుగు ప్రత్యయాల చేరికల వల్ల తత్సమ పదాలుఏర్పడతాయి .

సంస్కృతం	సంస్కృత సమం	సంస్కృతం	ప్రాకృతం	ప్రాకృతసమం
హరిః	హరి	అగ్నిః	అగ్గి	అగ్గి
విద్యా	విద్య	రాజ్ఞీ	రాణీ	రాణి
పితా	పిత	శ్రీః	సిరి	సిరి
రామః	రాముడు			
అమృతః	అమృతము			
గోః	గోవు			
పుష్పాః	పుష్పాలు			

2. తద్భవాలు "సంస్కృత ప్రాకృత భవంబగు భాష - తత్సమంబు" అని బాలవ్యాకరణం లో పరవసస్తు చిన్నయసూరి సూత్రీకరించారు . వీటిని వికృతి పదాలని కూడా అంటారు సంస్కృత ప్రాకృత పదాలు తెలుగుదేశ స్థానికత వల్ల అనేకమైన ధ్వని మార్పులకు లోనై తద్భావపదాలు ఏర్పడతాయి . వీటిని భాషావేత్తలు 5 రకాలుగా వర్గీకరించారు .

ధ్వని మార్పు	అర్థం	సంస్కృతం	తద్భవం

అ) వర్ణాగమం	స్వరవిభక్తి , అజాదిత్వం లాంటి కార్యాల వల్ల వర్ణాలు అదనంగారావడం	అల్పః ద్వారం కశ్మలః మర్యాదా రథః	అలుపము దువారం కసుమాలము మరియాద అరదము
ఆ) వర్ణాదేశం	ఉన్న వర్ణాలను తొలగించి వేరే వర్ణాలు రావడం	సంధ్య కుంతి హితమ్	సంజ గొంతి ఇతవు
ఇ) వర్ణలోపం	కొన్ని వర్ణాలు తొలగిపోవడం	తామరసమ్	తామర
ఈ) వర్ణవ్యత్యయం	వర్ణాలు తారుమారు కావడం	తిరుచానూరు	చిరతానూరు
ఉ వర్ణసమీకరణం	భిన్నవర్ణ సంయుక్తాక్షరాలు సామ్యత వల్ల ద్విత్వాలుగా మారడం	శ్రేష్ఠి నిత్యః చోద్యః	సెట్టి నిత్తెము సోద్దెము

3. **దేశ్యపదాలు** : "త్రిలింగదేశ వ్యవహార సిద్ధంబగు భాష – దేశ్యంబు " అని బాలవ్యాకరణం లో పరవసస్తు చిన్నయసూరి సూత్రీకరించారు . తత్సమాలు, తద్భవాలు కానివి దేశ్యపదాలు . ఉదా: కన్ను , కాలు, ఊరు, పేరు, ఇల్లు , ముల్లు , కోట , పేట, దూడ, గోడ . సజాతీయ ద్రవిడభాషల్లో జన్యసంబంధం ఉన్న పదాలు దేశ్యాలు లేదా అచ్చతెలుగు పదాలు ఉదా:

తెలుగు	తమిళం	కన్నడం	మలయాళం
తల	తలై	తలె	తల
కన్ను	కణ్	కణ్ణు	కణ్
మన్ను	మణ్	మణ్ణు	మణ్ణు
అక్క	అక్కా	అక్క	అక్క
ఊరు	ఊర్	ఊర్	ఊర్

4. గ్రామ్య పదాలు "లక్షణ విరుద్ధంబగు భాష – గ్రామ్యంబు " అని బాలవ్యాకరణం లో పరవసస్తు చిన్నయసూరి సూత్రీకరించారు . ఉదా: వస్తాడు , తెస్తాడు ; వచ్చేని , తెచ్చేని ; వచ్చేవాడు , తెచ్చేవాడు ; వచ్చేతివాడు , తెచ్చేతివాడు . "ఆర్య వ్యవహారంబుల దృష్టంబు గ్రాహ్యంబు " "ఆచార

వ్యవహారంబుల దృష్టంబు గ్రాహ్యంబు " అని బాలవ్యాకరణం లో పరవసస్తు చిన్నయసూరి చెప్పడం వల్ల నన్నయ వాడిన కపిలకన్నులు కపిలగడ్డము , కపిలజడలతిక్కన వాడిన ప్రాణగొడ్డము , జీవగర్ర శ్రీనాథు డువాడిన కఱకంఠుడు మొదలైన పదాల్ని కావ్యభాషలో అంగీకరించారు కానీ ఈ కాలంలో ఈ వివక్షా పూరితమైన విభజనచెల్లుబాటు కాదు.

తెలుగు పదజాలం భాషాశాస్త్రవేత్తల వర్గీకరణ : భాషాశాస్త్రవేత్తలు తెలుగు పదజాలాన్ని దేశ్యపదాలు , అన్యదేశీయాలు అని మాత్రమే విభజించారు. అన్యదేశీయాలని మళ్ళీ రెండుగా విభజించారు. అవి..

1. సజాతీయఅన్యదేశీయాలు : సజాతి ద్రవిడభాషలైన తమిళంకన్నడం, మలయాళం మొదలైన భాషలనుండివచ్చినవి . ఉదా:

తమిళపదాలుఆళ్వారు , జియ్యరు , తిరునాళ్ళు , సాంబారు, వడదోసె ...

కన్నడపదాలుహెుయలుహెురాహెురీ గండపెండారం..

2. విజాతీయ అన్యదేశీయాలు : ఇతర దేశీయ మరియు ప్రపంచభాషల నుండి వచ్చినవి . ఉదా:

మరాఠీ పదాలుభళీభళీ, చావడీ, కాగడా , పాగా , గంజాయి, కిరాణా , రావు ...

ఒరియాపదాలుబుగతభోగట్టా , కంబారీ , బేపి ...

హిందీపదాలుదివాలా , మెహర్బానీ , బడాయి, దోస్తు ...

ఉర్దూ పదాలుకౌలు , నవాబు రసీదు వసూలుగులాం గుమస్తా , దస్తావేజు , ఖాతా , దివాను, బందోబస్తు ...

పర్షియన్ పదాలురోజు , తరాజు, జాగీర్దారు , కిస్తీ , దుబాసీ, వజీరు..

3. **పాశ్చాత్య అన్యదేశీయాలు :**

పోర్చుగీసు పదాలు అనాస బొప్పాయి , జామ, క్యాబేజీ (గోబీ), టొమాటో , అల్మారా , బాల్చీ , మేస్త్రీ , పీపా , సబ్బు , గిడ్డంగి , బంకు ఇస్త్రీ , కమీజు, బొత్తాము , కిరస్తాను , పటాలం..

ఫ్రెంచి పదాలుమేడం, బీరువా, కిచెన్ ...

ఆంగ్ల పదాలుపోలీసు, డాక్టరు , కోర్టు , లాయరు కారు, డాన్సు , సినిమా , లైటు , టీ , కాఫీ , రోడ్డు , మ్యారేజి , క్యారేజి , రైలు , ట్రైను , బస్సు , షర్టు , ప్యాంటు , డోరు , విండో , స్కూలు, కాలేజీ , బుక్కు , పెన్ను ...బ

2. భాషా నిర్మాణంలో వాక్యం ప్రాధాన్యతను వివరించండి

సమాధానం

భాషా నిర్మాణంలో వాక్యం ప్రాధ్యాన్యత : భావ ప్రకటనకు భాషారూపం - వాక్యం . అందులోపదాలుఒకక్రమంలో ఉండాలి. "ఒకసంపూర్ణ భావాన్ని ఇవ్వగల రెండు విరామ చిహ్నాల మధ్య ఉన్న పదాల సముదాయం– వాక్యం " అని భాషాశాస్త్రజ్ఞులు నిర్వచించారు . పూర్వ తెలుగు వ్యాకర్తలు వాక్యాన్ని గురించి అంతగా చర్చించలేదు . ప్రౌఢవ్యాకరణం రాసిన బహుజనపల్లి సీతారమాచార్యులు మాత్రం తన గ్రంథంలో "వాక్యపరిచ్ఛేదము " పెట్టి కొంత చర్చించాడు . కానీ అది కావ్యభాషకే

పరిమితం వ్యవహారభాషా ప్రస్తావన అందులో లేదు. దీనిపై ఆంగ్ల భాషా వ్యాకరణ ప్రభావం ఉంది

పరివర్తన వ్యాకరణం : నోమ్ ఛామ్ స్కీ 1957 లో రాసిన తనTransformational Grammar (పరివర్తన వ్యాకరణం)లో వాక్యాన్ని విశేషంగా చర్చించాడు . పరివర్తన వ్యాకరణ సూత్రాల ద్వారా అన్ని రకాల సాధు వాక్యాలనూ ఉత్పత్తి చెయ్యొచ్చు . అందువల్ల దాన్ని 'ఉత్పాదక వ్యాకరణం ' అని కూడా అంటారు ఆంగ్లంలో వాక్య నిర్మాణాన్ని syntax అంటారు sya (= together with) taxim (= arrangement or order) అనే పదాలకలయికతో syntax అనే పదం ఏర్పడింది . syntax అంటే శాస్త్రీయ పద్ధతిలో వాక్య నిర్మాణాన్ని అధ్యయనం చెయ్యడం అని అర్థం . ఆచార్య చేకూరి రామారావు గారు A Transformational Study of Telugu Nominates (తెలుగు నామ్నీకరణాలపై పరివర్తనశాస్త్ర అధ్యయనం) అనే అంశంపై పరిశోధించి 1968 లో అమెరికాలోని కార్నెల్ విశ్వవిద్యాలయం నుండి పిహెచ్ .డి. పట్టా పొందారు . వాక్యాంగాల స్థానాల్లో మార్పులు చేస్తూ పరీక్షించడాన్ని నామ్నీకరణం అంటారు

వాక్యాలు - రకాలు నిర్మాణాన్ని బట్టి వాక్యాలు 3 రకాలు. అవి: 1. సామాన్య వాక్యం 2. సంశ్లిష్ట వాక్యం 3. సంయుక్త వాక్యం

1. సామాన్య వాక్యం : అన్వయ క్లిష్టత లేకుండా ఒకసంపూర్ణ అర్థాన్ని ఇచ్చేది సామాన్య వాక్యం . ఇందులోక్రియ ఉంటే సమాపకక్రియ మాత్రమే ఉంటుంది అసమాపక క్రియ ఉండదుకానీ ఇందులో క్రియాసహిత వాక్యాలతో బాటు క్రియారహిత వాక్యాలు , కర్తరహిత వాక్యాలు , అకర్మక వాక్యాలు కూడా ఉంటాయి. అలాగే కర్తప్రధాన వాక్యాలు , కర్మప్రధాన వాక్యాలు , క్రియాప్రాధాన్య వాక్యాలు కూడా కనబడతాయి ఇంకా విధ్యర్థక వాక్యాలు , నిషేధ వాక్యాలు , వ్యతిరేకార్థక వాక్యాలు , ఆశ్చర్యార్థక వాక్యాలు కనబడతాయివీటన్నింటి గురించి గతపాఠం వివరంగా తెలిపింది .

2. సంశ్లిష్ట వాక్యం : ఒక వాక్యం మరో వాక్యంలో ఇమిడిపోతే అది- సంశ్లిష్ట వాక్యం . ఇందులో ఒక ప్రధాన వాక్యానికి ఉపవాక్యాలు వచ్చి చేరుతాయి . ఉపవాక్యాలు అసమాపకక్రియతో ఉంటాయి. ప్రధాన వాక్యం సమాపకక్రియతో ముగుస్తుంది . ఉదా: మార్క్స్ కష్టపడి మ్యానిఫెస్టో రాశాడు .
సంశ్లిష్ట వాక్యం రకాలు: అసమాపకక్రియల రకాల్ని బట్టి సంశ్లిష్ట వాక్యాలు 4 రకాలు అవి: శత్రర్థకాలు , అప్యర్థకాలు , క్త్వార్థకాలు , చేదర్థకాలు . వీటి గురించి గతపాఠం సవివరంగాచెప్పింది .

3. సంయుక్త వాక్యం : రెండు గానీ అంతకంటేఎక్కువ గానీ సమానప్రతిపత్తి గల వాక్యాలు కలిసి ఏకవాక్యంగా ఏర్పడితే అది – సంయుక్తవాక్యం . సంయుక్త

వాక్యంలోని వాక్యాలను "కానీ మరియు ఐతే" లాంటి పదాలు అనుసంధానం చేస్తాయి . సంయుక్త వాక్యాలు 3 రకాలు: అవి...

1. సంకలనసంబంధవాక్యాలు : కొన్ని సామాన్య వాక్యాలు సమూహంగావస్తే అదిసంకలనసంబంధం

ఉదా: ప్రగతి కవిత్వం రాస్తుంది . కథలురాస్తుంది . నవలలురాస్తుంది . విమర్శ కూడా రాస్తుంది .

2. వికల్ప సంబంధంఅస్పష్టత , సందేహం ఉన్నప్పుడు మధ్యలో 'ఓ' చేరడం ద్వారా ఈ వాక్యాలు ఏర్పడతాయి .

3. భాషా నిర్మాణంలో వర్ణం , పదం వాక్యాల ప్రాధాన్యతను వివరించండి

సమాధానం

వర్ణం : అర్థభేదకశక్తి కలిగిన కంఠధ్వనిని (నిజానికి దానికి గుర్తుగా నిర్ణయించినదాన్ని) వర్ణం అంటారు జంటపదాలపరిశీలనద్వారా ఒక భాషలో ఒకధ్వని వర్ణమా ? కాదా ? నిర్ధారణ చెయ్యొచ్చు

ఉదా: కంప- గంప

తగ్గు – దగ్గు

ఇందులో మొదటి ఉదాహరణలో క స్థానంలో గ రాగానే కంప కాస్తా గంప అని అర్థం మారిపోతున్నది . అందువల్ల ఇక్కడ 'క-గ' లుప్రత్యేక వర్ణాలు . అలాగే రెండో ఉదాహరణలో త స్థానంలో ద రాగానే తగ్గు కాస్తా దగ్గుగా అర్థం మారిపోతున్నది . అందువల్ల ఇక్కడ ' త-ద లు ప్రత్యేక వర్ణాలు . ఇలా అర్థభేదకశక్తి కలిగిన వాటిని ప్రధానధ్వనులు అంటారు ప్రధాన ధ్వనులనే వర్ణాలు అనిఅంటారు వర్ణాల్లో ఏకలేదా బహుళధ్వనులు ఉండొచ్చు .

అప్రధాన ధ్వనులు ఒకభాషలో వర్ణాలైన ధ్వనులన్నీ ఇతరఅన్ని భాషల్లోనూ వర్ణాలు కావాలని లేదు. తెలుగులో ప-బలువర్ణాలు కానీ తమిళంలో కావు .

ఉదా: తెలుగు: పాట - బాట

తమిళంపాట్టు - బాట్టు

తెలుగులో పా స్థానంలో బా రాగానే పాట కాస్తా బాటగా అర్థం మారిపోతున్నది . కానీ తమిళంలో పాట్టు అన్నా బాట్టు పాట అనే అర్థమే వస్తుంది . కాబట్టి తమిళంలో'ప-బ లుప్రత్యేక వర్ణాలు కావు . ఒకే భాషలో కూడా కొన్ని వర్ణాలు కొన్ని సందర్భాల్లో అప్రధాన ధ్వనులుగా మారిపోతాయి .

ఉదా: కారం – ఖారం

కర్మ – ఖర్మ

ఇక్కడ కకారం వాడినా దాని వర్ణయుక్కు ఐనఖకరంవాడినా అర్థం మారలేదు. అందువల్ల ఈ సందర్భంలో మాత్రం ' క-ఖ లు ప్రత్యేక వర్ణాలు కావు . ఒక

భాషలో ప్రధాన ధ్వనులకు మాత్రమే ప్రత్యేక లిపి చిహ్నాలు ఉంటాయి. అప్రధాన ధ్వనులకుఉండవు

వర్ణం అంటే కొన్ని ధ్వనుల సమూహం ఉదా: ' బొమ్మ ' అనే పదంలో సాధారణంగా మనరెండు అక్షరాలు (వర్ణాలు) ఉన్నాయని అనుకుంటాంకానీ ఐదు వర్ణాలు ఉన్నాయి . ఆ పదాన్ని విడదీసి చూస్తే బ్ +ఒ+మ్ +మ్ +అ అని ఐదు వర్ణాలు కనబడతాయి

<u>భాషా నిర్మాణంలో పదప్రాధాన్యం</u> : అర్థవంతమైన అక్షరాల సమూహం పదం ఉదా: మాట, పాట, బాట, తోట , పీట, ఆట. భాషలో పదాలు వివిధ రకాలుగా ఏర్పదతాయి . తెలుగు భాషలో ...

1. సంస్కృతపదాలకుతెలుగు ప్రత్యాలు చేరి తత్సమ పదాలుపుడతాయి.
   ఉదా: రామః-రాముడు, వృక్షః -వృక్షము , ధేనుః -ధేనువు
2. నామవాచకాలకుప్రత్యాలు చేరి కూడా పదాలుఏర్పడతాయి .
   ఉదా: తిప్ప : తిప్పడు , తిప్పయ్య ; వేము : వేముడు, వేమన్న
3. క్రియాప్రాతిపదికలకు అంటే ధాతువులకులింగ వచనాల ప్రత్యయాలు చేరి అనేకమైన పదరూపాలునిష్పన్నమవుతాయి .
   ఉదా: వెళ్ : వెళ్ళాడు , వెళ్ళింది ; వెళ్ళాడు , వెళ్ళారు ; వెళ్తున్నాడు , వెళ్తున్నారు ,వెళ్తాను ,వెళ్తాడు ,వెళ్తున్నది ,వెళ్తున్నారు ...
4. నామవాచకాలపై లింగభేదక ప్రత్యయాలు చేరి కూడా పదాలుపుడతాయ్
   ఉదా: దొర -దొరసాని ,రామయ్య -రాములమ్మ

తెలుగులో తొలి వ్యాకరణం **నన్నయ్య గారి ఆంధ్రశబ్దచింతామణి** . అది తెలుగు పదాలను4 రకాలుగా విభజించింది. అవి: 1. తత్సమాలు 2. తద్భవాలు 3. దేశ్యాలు 4. గ్రామ్యాలు . **కేతన గారి ఆంధ్రభాషా భూషణము**తెలుగు పదాలను5 రకాలుగా విభజించింది. అవి: 1. తత్సమాలు 2. తద్భవాలు 3. అచ్చతెనుగు పదాలు 4. దేశ్యాలు 5. గ్రామ్యాలు . **విన్నకోట పెద్దన గారి కావ్యాలంకార చూడామణి**కూడా తెలుగు పదాలను5 రకాలుగా విభజించింది. అవి: 1. తత్సమాలు 2. తద్భవాలు 3. సహజాంధ్రదేశ భవాలు 4. దేశ్యోద్భవాలు **5. గ్రామ్యాలు** . **అప్పకవి గారి అప్పకవీయం**తెలుగు పదాలను4 రకాలుగా విభజించింది. అవి: 1. తత్సమాలు 2. తద్భవాలు 3. ఆంధ్రదేశ్య విభాగం 4. గ్రామ్యాలు . **చిన్నయసూరిగారి బాలవ్యాకరణం** తెలుగు పదాలను4 రకాలుగా విభజించింది. అవి: 1. తత్సమం 2. తద్భవం 3. దేశ్యం 4. గ్రామ్యం

<u>భాషా నిర్మాణంలో వాక్యం ప్రాధ్యాన్యత</u> : భావ ప్రకటనకు భాషారూపం - వాక్యం . అందులోపదాలుఒకక్రమంలో ఉండాలి. "ఒకసంపూర్ణ భావాన్ని ఇవ్వగల రెండు విరామ చిహ్నాల మధ్య ఉన్న పదాల సముదాయం– వాక్యం " అని భాషాశాస్త్రజ్ఞులు నిర్వచించారు . పూర్వ తెలుగు వ్యాకర్తలు వాక్యాన్ని గురించి అంతగా చర్చించలేదు . ప్రౌఢవ్యాకరణం రాసిన బహుజనపల్లి సీతారమాచార్యులు మాత్రం తన గ్రంథంలో "వాక్యపరిచ్ఛేదము " పెట్టి కొంత చర్చించాడు . కానీ అది కావ్యభాషకే

పరిమితం వ్యవహారభాషా ప్రస్తావన అందులో లేదు. దీనిపై ఆంగ్ల భాషా వ్యాకరణ ప్రభావం ఉంది

పరివర్తన వ్యాకరణం : నోమ్ ఛామ్ స్కీ 1957 లో రాసిన తనTransformational Grammar (పరివర్తన వ్యాకరణం)లో వాక్యాన్ని విశేషంగా చర్చించాడు . పరివర్తన వ్యాకరణ సూత్రాల ద్వారా అన్ని రకాల సాధు వాక్యాలనూ ఉత్పత్తి చెయ్యొచ్చు . అందువల్ల దాన్ని 'ఉత్పాదక వ్యాకరణం ' అని కూడా అంటారు ఆంగ్లంలో వాక్య నిర్మాణాన్ని syntax అంటారు sya (= together with) taxim (= arrangement or order) అనే పదాలకలయికతో syntax అనే పదం ఏర్పడింది . syntax అంటే శాస్త్రీయ పద్ధతిలో వాక్య నిర్మాణాన్ని అధ్యయనం చెయ్యడం అని అర్థం . ఆచార్య చేకూరి రామారావు గారు A Transformational Study of Telugu Nominates (తెలుగు నామీకరణాలపై పరివర్తనశాస్త్ర అధ్యయనం) అనే అంశంపై పరిశోధించి 1968 లో అమెరికాలోని కార్నెల్ విశ్వవిద్యాలయం నుండి పిహెచ్ .డి. పట్టా పొందారు . వాక్యాంగాల స్థానాల్లో మార్పులు చేస్తూ పరీక్షించడాన్ని నామీకరణం అంటారు

వాక్యాలు - రకాలు నిర్మాణాన్ని బట్టి వాక్యాలు 3 రకాలు. అవి: 1. సామాన్య వాక్యం 2. సంశ్లిష్ట వాక్యం 3. సంయుక్త వాక్యం

1. సామాన్య వాక్యం : అన్వయ క్లిష్టత లేకుండా ఒకసంపూర్ణ అర్థాన్ని ఇచ్చేది సామాన్య వాక్యం . ఇందులోక్రియ ఉంటే సమాపకక్రియ మాత్రమే ఉంటుంది అసమాపక క్రియ ఉండదుకానీ ఇందులో క్రియాసహిత వాక్యాలతో బాటు క్రియారహిత వాక్యాలు , కర్తరహిత వాక్యాలు , అకర్మక వాక్యాలు కూడా ఉంటాయి. అలాగే కర్తప్రధాన వాక్యాలు , కర్మప్రధాన వాక్యాలు , క్రియాప్రాధాన్య వాక్యాలు కూడా కనబడతాయి ఇంకా విధ్యర్థక వాక్యాలు , నిషేధ వాక్యాలు , వ్యతిరేకార్థక వాక్యాలు , ఆశ్చర్యార్థక వాక్యాలు కనబడతాయి

2. సంశ్లిష్ట వాక్యం : ఒక వాక్యం మరో వాక్యంలో ఇమిడిపోతే అది- సంశ్లిష్ట వాక్యం . ఇందులో ఒక ప్రధాన వాక్యానికి ఉపవాక్యాలు వచ్చి చేరుతాయి . ఉపవాక్యాలు అసమాపక క్రియతో ఉంటాయి. ప్రధాన వాక్యం సమాపకక్రియతో ముగుస్తుంది . ఉదా: మార్క్స్ కష్టపడి మ్యానిఫెస్టో రాశాడు .
సంశ్లిష్ట వాక్యం రకాలు: అసమాపకక్రియల రకాల్ని బట్టి సంశ్లిష్ట వాక్యాలు 4 రకాలు అవి: శత్రర్థకాలు , అప్యర్థకాలు , క్త్వార్థకాలు , చేదర్థకాలు .

3. సంయుక్త వాక్యం : రెండు గానీ అంతకంటేఎక్కువ గానీ సమానప్రతిపత్తి గల వాక్యాలు కలిసి ఏకవాక్యంగా ఏర్పడితే అది – సంయుక్తవాక్యం . సంయుక్త

వాక్యంలోని వాక్యాలను "కానీ మరియు ఐతే" లాంటి పదాలు అనుసంధానం చేస్తాయి. సంయుక్త వాక్యాలు 3 రకాలు: అవి...

1. సంకలన సంబంధ వాక్యాలు: కొన్ని సామాన్య వాక్యాలు సమూహంగా వస్తే అది సంకలన సంబంధం

ఉదా: ప్రగతి కవిత్వం రాస్తుంది. కథలు రాస్తుంది. నవలలు రాస్తుంది. విమర్శ కూడా రాస్తుంది.

2. వికల్ప సంబంధం: అస్పష్టత, సందేహం ఉన్నప్పుడు మధ్యలో 'ఓ' చేరడం ద్వారా ఈ వాక్యాలు ఏర్పడతాయి.

ఉదా: ప్రగతి కథలో నవలలో రాస్తుంది.

3. వైరుధ్య సంబంధ వాక్యాలు:

ఉదా: నాయకులు చట్టాలు చేస్తారు. కానీ పాటించరు.